<u>పత్రికా ప్రకటన</u>

తేది.28-01-2017.

# ట్రాఫిక్‌పై కళాశాల విద్యార్థులకు అవగాహన

విజయవాడ నగర పోలీస్ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకత మరియు వాటి అమలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు నగర పోలీస్ శాఖ పలు చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ది.28.01.2017న టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శ్రీ పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల నందు రోడ్డు ప్రమాదాలు, సురక్షిత ప్రయాణం మరియు రోడ్డు భద్రత గురించి సుమారు 400 మంది కళాశాల విద్యార్థులకు అవగహన కలిగించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి విజయవాడ ట్రాఫిక్ డిసిపి శ్రీ క్రాంతి రాణా టాటా ఐపిఎస్ గారు మరియు ఆర్.టి.ఓ. శ్రీ పురేంద్ర గార్లు హాజరై అవగాహనా లోపం, అధిక వేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడుపడం, మద్యం సేవించి వాహనాలు నడుపడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిపుల్ డ్రైవింగ్, ఓవర్‌టేకింగ్, ముందస్తు భద్రత చర్యలు చేపట్టకపోవడం వలన కలిగే రహదారి ప్రమాదాలు, రోడ్డుపై ప్రయాణించే సమయంలో పాటించాల్సిన ట్రాఫిక్ నియమాలు, ముందస్థ భద్రతా చర్యల గురించి కళాశాల విద్యార్థులకు వివరించి అవగహన కలిగించారు.

కార్యక్రమంలో ప్రముఖ అడ్వకేట్ శ్రీ రమణారెడ్డి గారు మరియు కార్యక్రమం నిర్వహకులు శ్రీ కృష్ణమూర్తి గారు, ట్రాఫిక్ ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్.ఐ.లు పోలీసు సిబ్బంది, కళాశాల విద్యార్థులు మరియు అద్యాపకులు పాల్గొన్నారు.

-- xx --